# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 52 | బుధవారం, 05 నవంబర్ 2025





## అకాల వర్షాలతో అలర్ట్‌గా ఉండండి

- రైతులు ఇబ్బందిపడొద్దు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా

2

## నేడు పాలకుర్తిలో అఖండజ్యోతి


### సోమేశ్వరాలయంలో పూర్తయిన ఏర్పాట్లు



పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే, శివస్య హృదయం విష్ణువు విష్ణుర్విష్ణోశ్చర హృదయం శివః' శివకేశవులకు భేదం లేదని చాటిచెప్పే ఆలయం సోమేశ్వరాలయం. మహిమానిత్వమైన పాలకుర్తి సోమేశ్వరాలయంలో హరిహరులు స్వయంభూవులుగా కొలువైన క్షీరగిరి క్షేత్రంపై కార్తీక పౌర్ణమి రోజున జ్యోతిర్లింగంగా అఖండజ్యోతి దర్శనం చేయనున్నారు. శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం. శివుడుసోమేశ్వరుడుగా, మహావిష్ణువు లక్ష్మీనరసింహస్వామి సమేతంగా కొలువైన ఏకైక క్షేత్రం సోమేశ్వరాలయం. కావున ఈ గుట్టపై దక్షిణ భారతదేశంలో కేరళలోని శబరిమలై, తమిళనాడులోని అరుణాచలేశ్వరాలయం తర్వాత పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో వెలిగించే అఖండజ్యోతి మూడోవది కావడం విశేషం. అనంతరం గిరి ప్రదక్షణ, లక్ష దీపోత్సవం, అఖండజ్యోతికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో మోహన్ బాబు తెలిపారు. భద్రతాపరమైన చర్యలను సిఐ జానకిరామ్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.






## చీటకొడూరు బ్రిడ్జి నిర్మించాలి

- వరుస వానలతో పూర్తిగా ధ్వంసం అయిన కాజ్ వే..
- రాకపోకలు బంద్

3





# కళా ప్రదర్శనకు చక్కటి వేదిక

- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ఘనంగా యువజనోత్సవాలు



**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లా యువజన ఉత్సవాలను స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. యువత సాంస్కృతిక కళా రంగాలలోని అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. దీనివలన భవిష్యత్తులో ప్రతి చోట ఉద్యోగ అవకాశాలలోనూ సాఫ్ట్వేర్ రంగంలోనూ వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ పోటీలలో జానపద గేయాలు, జానపద నృత్యాలు, కథారచన ఉపన్యాసం, కవిత్వము, సైన్స్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు, జిల్లా సైన్స్ అధికారి ch ఉపేందర్, యువత పాల్గొన్నారు.

## అలర్ట్ గా ఉండండి : కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ : వర్షా ల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పోలీస్, రెవెన్యూ, మార్కెటింగ్, సివిల్ సప్లై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలను జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్రాల్లో కొనుగోలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.**



# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఇటీవల మెంథా తుఫాన్ తో నష్టపోయిన రైతుల పంటను అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలని, షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని సమగ్రంగా సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీధర్ అందజేశారు. సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వరి ఎకరాకు 50 వేలు, పత్తికి 70 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, పెండ్లి భాస్కర్, తోటరాజు, కరీం, పెద్దాపురం, సమ్మయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.




# పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ:** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కొనుగోలు పైన వ్యవసాయ, మార్కెటింగ్, జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం తో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, సిసిఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ : మండల కేంద్రంలో ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ చిలుముల్ల బాబు ఇటీవల అనారోగ్య రిత్యా ఆపరేషన్ చేసుకొన్నారు. మంగళవారం పాలకుర్తిలోని అతని ఇంటికి వెళ్ళి తోటి సహచర ఫోటోగ్రాఫర్లు పరామర్శించి అతనికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు. అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జిరాజు, జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టురి శ్రీనివాస్, ఫొటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన శ్రీనివాస్, మార్గం సతీష్, కొత్తూరి మధు, గుగ్గిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పంటలను పరిశీలించిన డా.తాటికొండ రాజయ్య

**పాలకుర్తి వాణి, స్టేషన్ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన బారి వర్షాల కారణంగా నీటమునిగిన పంటలను తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్య మంత్రి , స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పర్యటించి, పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి అడిగితెలుసుకున్నారు. కురిసిన వర్షాలకు ఐకేపీ సెంటర్ల వద్ద ధాన్యం కొనుగోలు ప్రారంభం కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక రైతులు వివరించగా, డాక్టర్ రాజయ్య వారిని పరామర్శించి, తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## వ్యవసాయ మార్కెట్ పరిశీలిన

# చైర్‌పర్సన్ నల్ల అండాలు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ఇటీవల కుర్షిన వర్షాల ప్రభావంతో జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ బురదమయంగా మారి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యార్డ్ గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం లోడింగ్ కోసం లారీలు పెద్ద సంఖ్యలో రావడంతో మార్కెట్ మొత్తం గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలు కష్టసాధ్యమయ్యాయి.ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల అండ్ మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, పరిశీలించారు. వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండడం వలన ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ధాన్యం కొనుగోలు నిర్వాహకులు. రైతులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.చైర్పర్సన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో నీటి నిల్వ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని వెంటనే యాభై ట్రాక్టర్ల మొరంతో బురద గుంటల్లో పోసి రైతులకు సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ యార్డులో సౌకర్యాలకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో డైరెక్టర్ లు వలబోజు రమేష్, దేశగాని నాగరాజు గౌడ్, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు అన్నపూర్ణ భారతి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

**పాలకర్తివాణి, చిల్పూర్ :** మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంక్ లో రుణాలు తీసుకున్న రైతులందరికి బ్యాంక్ ఇన్సూరెన్స్ కంపెనీ నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందించారు. చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మొంథా తుపాన్ తో మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు చాలావరకు రైతులు నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరడి లింగయ్య, ముడిక బీమయ్య, నారబోయన బిక్షపతి, ఊరడి బుచ్చి రాజ్ పాల్గొన్నారు.





## గాంధీభవన్‌లో మైనార్టీలతో మీటింగ్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఏఐసీసీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, రాష్ట్ర ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా మైనారిటీ బృందం గాంధీ భవన్‌లో మైనారిటీ సమస్యలపై చర్చలకు హాజరైంది. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మేనాక్షి నటరాజన్, రాష్ట్ర చైర్మన్లు, జిల్లా మైనారిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు. మైనారిటీలకు ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ మైనారిటీ వర్గాలకు సంబంధించిన అనేక సమస్యలను ఉన్నత నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై హైకమాండ్ త్వరలో ప్రత్యేకంగా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని పరిశీలకులు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పథకాలు, సంక్షేమ విధానాలు ప్రజల విశ్వాసం పొందుతుండటంతో పలు మైనారిటీ ప్రముఖులు పార్టీతో కలిసినట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్‌తో పాటు కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, వైస్ చైర్మన్లు ఎం.ఏ. షబ్బీర్ (తబ్బు), అబ్దుల్ బాకీ, ఎండీ వహీద్, ఉద్యమకారిణి రహీమునిస్సా, అయేషా నస్రీన్, ఎండీ షకీర్, సయ్యద్ జాహెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దీక్షను జయప్రదం చేయాలి

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** స్థానిక సమస్యల పై ఈ నెల 6న జనగామలో జరిగే 24 గంటల దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ (బీజేపీ) జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ అన్నారు. మంగళవారం బీజేపీ పెద్దవంగర మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ తో నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి జనగాం జిల్లా అధ్యక్షులు సౌధ రమేష్ హాజరతారన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ,ఉపాధ్యక్షులు ఆనంద్, వెంకన్న, కార్యదర్శి సుధాకర్, మండల నాయకులు కిరణ్, గణేష్, బాలు, ప్రసాద్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్పీ జిల్లా సోషల్ మీడియా

# కన్వీనర్ గా బ్రహ్మాచారి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ గా కాసోజు బ్రహ్మాచారి బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నతో పాటు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షురాలు చేరుకూరి మౌనిక యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్ , నార్త్ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్, సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్ కు ఆయన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిబద్ధతతో నిజాయితీగా పని చేస్తానని, నా తోటి సోషల్ మీడియా మిత్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీని, పార్టీ భావజాలాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు.



## కూలిపోయిన బ్రిడ్జిలను నిర్మించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** కూలిపోయిన బ్రిడ్జిలు వెంటనే నిర్మాణం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ డిమాండ్ చేశారు. చిటకోడూర్, గానుగుపహాడ్ బ్రిడ్జిలు పూర్తిస్థాయిలో ధ్వంసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రెండు సంవత్సరాల నుండి బ్రిడ్జిల నిర్మాణం జరగాలని ప్రజలు, బ్రిడ్జి సాధన సమితి సభ్యులు ఎంత పోరాటం చేస్తున్నా కనీసం ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341